తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
19 జూలై 2024
పేజీలు : 08
Follow :

# అయ్య బాబోయ్ కుక్కలు





- గ్రామాల్లో పెరుగుతున్న శునకాల బెడద..
- వెంబడిస్తూ వణుకు పుట్టిస్తున్న వైనం..
- భయందోళనలో ప్రజలు..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): వీధి కుక్కల బెడదతో ఇప్పుడు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీధి కుక్కలు చిన్న పిల్లలను, వృద్ధులను కరవడమే కాక, మేకల, గొర్రెల పై దాడులు చేసి వాటి ప్రాణాలు తీస్తున్నాయి. జిల్లాలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వివిధ గ్రామాల్లో కుక్కల సంతతి బాగా పెరిగింది. గతంలో కుక్కల సంతతి పెరిగినపుడు ఆయా గ్రామాల పరిధిలో కుక్కలను బంధించి తీసుకెళ్లి దూరప్రాంతంలో విడిచిపెట్టడం లాంటివి చేసేవారు. ప్రస్తుతం ఆ తరహ చర్యలు కనిపించడం లేదు. కుక్కలను చంపకుండా వాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖాలాలు లేవు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం పెద్దపల్లిలో పంగిడిపల్లి గ్రామాల్లో కొంతమందిని ఇటీవలె దాడి చేసి గాయపర్చగా ప్రస్తుతం ఆయా గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

**భయం భయంగా గ్రామాల ప్రజలు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు. రెండు రోజుల క్రితం పెద్దపల్లికి చెందిన శాస్త్రాల శంకరమ్మ అనే వృద్ధురాలుపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీంతో బాధితురాలు హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొందుతుంది. పెద్దపల్లితో పాటు అనేక గ్రామాల్లో కుక్కకాటు బాధితులు పెరిగిపోతున్నారు. గ్రామ గ్రామాన వీధి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో బయటికెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. గ్రామాల్లో మొత్తం స్పెషల్ ఆఫీసర్ల పాలన రావడంతో గ్రామాల్లో పాలన పడకేసినట్లయింది. ప్రజల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో బాధితులు దిక్కుతోచనిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

**పెరుగుతున్న కుక్కల బెడద..**

గ్రామాల్లో వీధి కుక్కల సంతతి రోజురోజుకూ అధికమవుతోంది. గతంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంటే పాలకవర్గం నిర్ణయం మేరకు కుక్కలను లేకుండా చేసి వాటిని మరో ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం ఆయా వార్డుల్లో కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు రోడ్ల వెంట ప్రయాణించేందుకు నానా కష్టాలు పడుతున్నారు. తినుబండరాల కోసం వెళ్తున్న వారిని వెంటాడి గాయపరుస్తున్నాయి.

మేకలు, గొర్రెలపై కూడా వీధి కుక్కలు దాడి చేసి ప్రాణాలు బలిగొంటున్నాయి. వాటితో పాటు ఇపుడు ప్రజలపై దాడులు చేస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మిగతా 2లో..

# జిల్లా అభివృద్ధికి శయా శక్తుల కృషి చేస్తా

- **ఎంపీ నగేష్**



**నిర్మల్ బ్యూరో, జులై18 (జనంసాక్షి) :** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ బిజెపి కార్యాలయానికి మొదటిసారిగా వచ్చిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంచి మెజారిటీ ఇచ్చినందుకు నిర్మల్ నియోజకవర్గ ప్రజలు గెలుపునకు కృషి చేసిన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డీ కి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రాజేశ్వర్ రెడ్డి ,మెడిసిమ్మె రాజు, జిల్లా కార్యదర్శి కొలిపెల్లి శ్రావణ్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ ,యువమోర్చా జిల్లా అధ్యక్షులు ఒడిశాల అర్జున్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అయ్యన్న గారి రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీగాదే విలాస్, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, రాష్ట్ర నాయకులు ఒడిసెల శ్రీనివాస్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ , యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ కొండాది శ్రావణ్ ,సీనియర్ నాయకులు తోట సత్యనారాయణ, రచ్చ మల్లేష్, పంతికే ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి..**
- **రైతులకు ఇబ్బంది లేకుండా,జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు.**



**వరంగల్ ప్రతినిధి, జులై 18(జనంసాక్షి) :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే, రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార,సంబంధిత అధికారులు, బ్యాంకర్స్,లతో రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 వేల 396, మంది రైతులకు రూ. 134 కోట్ల 20 లక్షలు మొదటి విడతగా రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా మిగతా 2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి



- **బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. గురువారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బెల్లంపల్లి మండలం, బెల్లంపల్లి పట్టణానికి చెందిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు పరుస్తుందని అన్నారు. నేడు రేవంత్ రెడ్డి రైతులకు లక్ష లోపు పంట రుణాలను మాఫీ చేయనున్నారని ఈసంబరాలను రైతులు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాలని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా కొన్ని చెక్కులు రావాల్సి ఉందని అందరికి అందించేల కృషి చేస్తానని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 95 చెక్కులను రూపాయలు 9511020 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బెల్లంపల్లి నియజకవర్గ వ్యాప్తంగా నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 42 మంది లబ్ధిదారులకు 8,60,000/ లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, చెక్కుల రూపంలో పంపిణి చేశారు. అనంతరం బెల్లంపల్లి పట్టణానికి చెందిన జీవో నెంబర్, 76 కి సంబంధించిన 64 ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా శ్రీధర్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా.. బాబోయ్ కుక్కలు..

వీధి కుక్కల దాడులను అరికట్టేందుకు అధికారులు చొరవ చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కుక్కల దాడులు పెరిగిపోతున్నా స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేక పోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లోని శునకాల బెడదతో ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్నతాధికారులు చొరవ చూపి వీధి కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని, ప్రతి బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే లిప్రత్యేక హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3434 , మొబైల్ నంబర్ 9154252936 ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్ రాజు ,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంక్ మేనేజర్ సత్యం, వరంగల్ కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి సంజీవ రెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ మాధవి మరియు జిల్లా నోడల్ అధికారులు,బ్యాంకర్లు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు ఏఐటియుసి ఖండన

**కాసిపేట జూలై 18 (జనం సాక్షి) :** సింగరేణి బొగ్గు బావులను. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీవారికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తు ఘనులపై నల్ల బ్యాడ్జీలు పెట్టి నిరసన తెలిపిన జీఎం ఆఫీస్ ముట్టడి మరియు అన్ని జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. అయిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.దానిలో భాగంగా రాజ్ భవన్ ముట్టడి దర్నకు వెళ్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. యూసఫ్ ఎస్సీడబ్ల్యూయూ అధ్యక్షులు సీతారామయ్య,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్. మిట్టపల్లి వెంకటస్వామి, బెల్లంపల్లి బ్రాంచ్. సెక్రటరీ దాగం మల్లేష్, వైస్ ప్రెసిడెంట్. బియ్యాల వెంకటస్వామి. బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ తిరుపతి గౌడ్, సూరంపూడి నాగేశ్వరావు. కాసిపేట్ మైన్ పిట్ సెక్రటరీ మీనుగు లక్ష్మి నారాయణ, ఆఫీస్ బేరర్ మంతెన రమేష్ బెల్లంపల్లి ఏరియా హాస్పిటల్. అసిస్టెంట్ పిట్ సెక్రటరీ. పుట్ట శ్రీనివాస్ లను పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాదులోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# అర్హులకు మాత్రమే డబుల్ బెడ్రూమ్స్



**భైంసా జూలై 18 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూంలను భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అధికారులు డ్రా పద్దతిలో ఎంపిక చేసారు. ఇందులో 1500 లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా 440 మందిని ఎంపిక చేసారు. ఇప్పటివరకు వాటిని లబ్దిదారులకు అందజేయక పోవడంతో లబ్దిదారులు వాటిని అక్రమించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో ఎక్కడికో చేరుకొని ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి అక్కడి నుండి పంపించేశారు.

# భరతనాట్య నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటిన 'పూజిత'



**పాలకుర్తి జులై 18 (జనంసాక్షి) :** తొలి ఏకాదశి బుధవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన భరతనాట్య నృత్య ప్రదర్శన మరియు క్లాసికల్ డాన్స్ ప్రదర్శన కార్యక్రమంలో జనగామ జిల్లా, పాలకుర్తి మండల ఎస్సై ఎం లింగారెడ్డి మనమరాలు కుమారి ఎం, పూజిత రెడ్డి పాల్గొని నృత్య ప్రదర్శన లో అత్యంత ప్రతిభ కనబరిచి, ప్రథమ బహుమతి పొందింది, ఈ బహుమతిని సినీ ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనైనది. నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన కుమారి పూజిత రెడ్డి ని గురువారం స్థానిక సీఐ జి మహేందర్ రెడ్డి, మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది అభినందించినారు,

# ఈవీఎం స్ట్రాంగ్ రూముల పరిశీలన




**వరంగల్ ప్రతినిధి, జూలై 18 (జనంసాక్షి) :** ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాకు సంబంధించిన వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నర్సంపేట అసంబ్లీ సెగ్మెంట్ల ఈవిఎం స్ట్రాంగ్ రూములను, డిస్టిక్ వేర్ హౌజ్ ను, గోదాం నెంబర్ 11 లోని రిపేర్లు అండ్ ట్రైనింగ్ ఈవీఎంల స్ట్రాంగ్ రూములను గురువారం జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద లాగ్ బుక్, సిసి కెమెరా పర్యవేక్షణ, వాచ్ రూమ్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ పిటిషన్ పీరియడ్ పూర్తయ్యే వరకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, కాల వ్యవధి పూర్తయిన తదుపరి జిల్లాలోని వర్ధన్నపేట వరంగల్, తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేర్ హౌస్ కు తరలించి భద్రతతో ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్ రావు, తహసిల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో భారీ వర్షం



**కాటారం, జూలై 18 (జనంసాక్షి) :** కాటారం మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. కుంటలు చెరువులు మత్తడి దూకుతున్నాయి. మానేరు పరిధిలోని అన్ని గ్రామాలు దుక్కు దున్ని వ్యవసాయానికి అనుకూలంగా తయారు చేశారు. గంగారం విలాసాగర్ దామరకుంట ఉంద్రాత్ పల్లి అనేక గ్రామాలు రేగుల గూడెం తదితర గ్రామాల్లో వ్యవసాయానికి అనుకూలంగా తయారు చేశారు.

# ఎరుకల సమ్మయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ



**పెద్దవంగర 18 (జనం సాక్షి) :** మండలంలో గంట్లకుంట గ్రామం చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకలి సమ్మయ్య తండ్రి ఎరుకలి చంద్రమౌళి ఆనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్తినేని సోమయ్య అధ్యక్షులు ఎండి ముక్తార్ పాష ,తో కలిసి స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సంఘటన స్థలానికి చేరుకొని ఎరుకలి చంద్రమౌళి మృతదేహానికి పూలమాలవేసిన అనంతరం కుటుంబ సభ్యులు ఎరుకలి సమ్మయ్యను పరామర్శించారు. వారి వెంట స్థానిక జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు బీసు హరికృష్ణ గౌడ్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, బానోతు వెంకన్న, రాంబాబు, సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు...

# చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**నెన్నెల ఎస్సై కే ప్రసాద్**



**బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి) :** చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నెన్నెల ఎస్సై కే ప్రసాద్ సూచించారు. గురువారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని హై స్కూల్లో విద్యార్థులకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై కే ప్రసాద్ మాట్లాడుతూ గంజాయి తదితర మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావొద్దని సూచించారు.

# రైతు రుణమాఫీ లబ్దిదారులకు సమస్యలు తలెత్తకుండా చర్యలు

**జిల్లా కలెక్టర్**



**నిర్మల్ బ్యూరో, జులై18 (జనంసాక్షి) :** రైతు రుణ మాఫీ – 2024 కు సంబంధించి జిల్లా లోని వివిధ బ్యాంకు శాఖల మేనేజర్ లతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం దశల వారీగా కుటుంబానికి 2 లక్షల రూపాయల వరకు రుణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించబోతున్నారని తెలిపారు. మొదటి దశలో రూ 1 లక్ష వరకు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రుణమాఫీ కి సంబంధించిన నిధులు రైతు ఖాతాలలో జమ చేయటం లో ఎటువంటి సమస్యలు లేకుండా బ్యాక్ మేనేజర్ లు వ్యవసాయ శాఖాధికారులతో కలిసి పని చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 30 వేల 1 వంద 6 మంది రైతులకు రూ. 171 . 76 కోట్లు మొదటి దశ రుణ మాఫీ కింద జమ చేయడం జరుగుతుందని, ఎలాంటి సమస్యలు తలెత్తే ఆస్కారం లేకుండా అధికారులంతా సమన్వయము తో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ తో పాటు వివిధ బ్యాంకు శాఖాధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**భీమిని జూలై 18 (జనం సాక్షి) :** గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాలు అయిన గంజాయి తదితర మాదకద్రవ్యాల కు యువత బానిసలు కావద్దని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని పిల్లలు ఏం చేస్తున్నారు ఎటు వెళ్తున్నారు గమనిస్తూ ఉండాలని వీరికి అలవాటు పడ్డ యువత వీటిని విడిచిపెట్టలేక మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని ఇదే కాకుండా మత్తులో నేరాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని యువత తల్లిదండ్రుల మాట వింటూ సన్మార్గంలో నడుస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అన్నారు మత్తు పదార్థాలకు బానిసలవడం వల్ల జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని వీటిని ఎంత మేర దూరంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఉంటారని ఎస్సై విజయ్ కుమార్ అన్నారు

# ఆటో యూనియన్ నూతన మండల కమిటీ ఎన్నిక

**ఏటూరు నాగారం, జులై 18(జనంసాక్షి) :** ఏటూరునాగారం రాణి రుద్రమదేవి ఆటో యూనియన్ నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం తిరుపతి, ఎస్కే రఫీ, కోశాధికారిగా తాళ్లపల్లి నరేందర్, కార్యదర్శిగా కునూరు కృష్ణ, సహాయ కార్యదర్శిగా గడ్డం సతీష్, గౌరవ అధ్యక్షులుగా ఇ ర్సవడ్ల కిరణ్, గడ్డం మహేష్, గంపల శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురువారం రాణి రుద్రమదేవి ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం ను, ఇర్సవడ్ల కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. 68 మంది సభ్యులు సమావేశానికి హాజరు కావడం జరిగింది. హాజరైన సభ్యుల సమీక్షంలో నూతన అధ్యక్ష పదవికి పోటీ పడుతూ ఇర్స వడ్ల కిరణ్, తాళ్లపల్లి కుమార్ లు నామినేషన్ లు వెయ్యడం జరిగింది. ఇరువురి మధ్యన నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించారు.

# ఇబ్బందులు తలెత్తకుండా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్**



**ములుగు ప్రతినిధి, జులై 18(జనంసాక్షి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సిఈఓ లు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12,906 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు. భ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి లో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాభితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 9 మండలాల రైతుల సౌకర్యార్థం రుణమాఫీ ఫై ఫిర్యాదుల పరిష్కారానికి మండలల్లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని మండల ల్లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ ను సంప్రదించి సమస్యలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ చందర్, లీడ్ బ్యాంక్ అధికారి డిసిఓ సర్దార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎస్ సీఎస్ సొసైటీ ఛైర్మెన్లు, సిఈఓ లు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు 42 లక్షల విలువైన బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ



**వరంగల్ ఎంజీఎం జూలై 18 (జనంసాక్షి):** వరంగల్ ఏనుమముల మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా సంక్షేమ శాఖ, అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన 102 మంది దివ్యాంగులకు 42 లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రై సైకిళ్లు, 2 లక్షల 70 వేల విలువైన 6 లాప్టాప్, ఐఐఐటిలో సిటు సాధించిన దివ్యాంగురాలికి ఫుల్లీ ఆటోమేటెడ్ త్రిచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు పంపిణీ చేసారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ఆలింకో అధికారులు సంబంధిత శాఖల అధికారులు, దివ్యంగులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు భరోసా జనసేన ప్రమాద బీమా

- **ప్రమాద బీమా చెక్కులు అందించిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు**



**పాలకుర్తి, జులై 18 (జనంసాక్షి) :** కార్యకర్తలకు భరోసాగా జనసేన ప్రమాద బమా పథకం ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గం మేడిత ప్రశాంత్ రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం సతీష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడగా బాధితుని కుటుంబానికి జనసేన రాష్ట్ర కార్యదర్శి కొణిదెల నాగబాబు గురువారం 25వేల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. అనంతరం ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ జనసేనకులకు జనసేన అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు సాగర్, గాద పృథ్వి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నాగేష్, ,రేగురు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మంగపేట జూలై 18(జనంసాక్షి) :** రాష్ట్రంలో ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను నమోదు చేయించి వారి భవితకు పునాదులు వేయాలని రాష్ట్ర స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండలంలోని చెరుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న అంగన్వాడి సెంటర్లలోని అంగన్వాడి టీచర్లు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ' అమ్మ మాట –అంగన్వాడి బాట ' ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆకుల జయమ్మ, ముత్తినేని పుష్పావతి, సరళ , లలిత ఉపాధ్యాయుల బృందం కేశవరావు, కర్ణుడు, పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు సన్మానం



**ములుగు ప్రతినిధి, జులై 18(జనంసాక్షి) :** గురువారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జి దివాకర్ ని కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో మత్తు పదార్థాలపై అవగాహన



**కాటారం జూలై 19 (జనంసాక్షి) :**మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం లో గల మోడల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో కాటారం ఎస్ ఐ మ్యాక అభినవ్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు టీచింగ్ కు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్తుపధార్థాలకు బానిసలు కాకుండా నివారణ మార్గాలను ఆయన ఉదాహరణలతో వివరించారు. గంజాయి ఇతర దుర్ వ్యసనాలకు లోను కావద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ ఏ లోకి మార్చాలి

**చిట్యాల జులై 18 (జనంసాక్షి)** ముదిరాజులను బిసి–డి నుండి బీసీ–ఏ లోకి మార్చాలని ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య అన్నారు .ఈ మేరకు గురువారం మండల కేంద్రం చౌరస్తా నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ముదిరాజ్ మండల అధ్యక్షులు పుట్ట మొగిలి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఖాజా మొహియోద్దీన్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు జోరుక సదయ్య పాల్గొని మాట్లాడుతూ ముదిరాజులను బిసి–డి నుండి బీసీ–ఏ లోకి మార్చే విధంగా కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అమలు పరచాలన్నారు. అదేవిధంగా జీవో నంబర్ 15 ను వెంటనే అమలు చేసి, మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలకు 70% సబ్సిడీతో మంజూరు చేసి మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు



**చిట్యాల జులై 18 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో టపాసులు కాల్చి రైతు వేదిక వరకు నాయకులు,రైతులు ర్యాలీ తీసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , ముఖిరాల మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్ గౌడ్,మాజిఎంపీటీసీ అనిల్ ,కోఆప్షన్ సభ్యులు రాజ్ మహమ్మద్ ,గుర్రపు తిరుపతి, పుల్లూరి సతీష్, చింతల సుమన్ తదితర రైతులు పాల్గొన్నారు.

**ములుగు బ్యూరో,జూలై18(జనం సాక్షి):** ములుగు జిల్లా కేంద్రములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యములో బైక్ ర్యాలీ నిర్వహించి ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి వర్యులు సీతక్క తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్,మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**గంగారం జులై 18 (జనం సాక్షి) :** గంగారం మండల రైతులు గంగారం రైతు వేదికలో ( దృశ్య శ్రవణ మాధ్యమం) వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా వీక్షించడం జరిగింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలువురు రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖిగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఈసం రమ, సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మినారాయణ, తహసిల్దార్ రాము, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు

**మహదేవపూర్ జూలై 18 (జనంసాక్షి) :** మహదేవపూర్ రైతు వేదికలో రుణమాఫీ లబ్ధిదారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. మహదేవపూర్ ఫ్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మండల వ్యవసాయ అధికారి ప్రభావతి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. మాజీ సింగల్ విండో చైర్మన్ ఈ వామన్ రావు. మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ నాయకులు కోట సమ్మయ్య. ఏఈఓ లు రైతులు. పాల్గొన్నారు

భీమదేవరపల్లి, జులై 18(జనం సాక్షి) : మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి.టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముల్కనూర్ రైతు వేదిక వద్ద ఉత్సావ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి,వ్యవసాయ శాఖ అధికారులు మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ,కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా,ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, ఆదరి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం

## మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం



**ఖానాపూర్ జూలై 18 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సాధారణ సమ స్యలకు సతురమే పరిష్కారం చూపుతున్న ట్లు మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. గురువారం 12వ వార్డు కౌన్సిలర్ సజియ షబ్బీ ర్ పాషా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని చెప్ప డంతో వెంటనే స్పందించారు. 12వ వార్డులోని నాలుగు కాలనీలకు వెంటనే మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. కాలనీవాసులు చైర్మన్, కౌన్సిలర్ లు స్పందించిన తీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా తో పాటు నాయకులు రోహిదాస్, మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

## ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ కు వినతి పత్రం






**భైంసా జూలై 18 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో వారి తరఫున పోరాటం చేస్తానని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. గురువారం ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో తమ నిరసనల్లో భాగంగా ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా ముధోల్ సిఐటియు అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ కరోనాకాలంలో ఆశ వర్కర్లు ఎంతో కష్టపడ్డారని వారి సేవలను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించి ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లి ఆశ వర్కర్ లకు న్యాయం చేస్తామన్నారు. ఈ అంశాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకురానున్నట్లు చెప్పారు. ఏడు నెలలైనా కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. హామీలు విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ సర్కార్ కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ డివిజన్ సిఐటియు అధ్యక్షురాలు విజయలక్ష్మి మరియు ఆశ వర్కర్లు మౌనిక, సులోచన ,రాధ, ఇంద్రమాల సరిత శ్రీలత ఉన్నారు

# డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రం గా మార్చడమే పోలీసుల లక్ష్యం



**చెన్నూర్, జూలై, 18 (జనం సాక్షి)** పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర కళాశాలలో డ్రగ్స్ నిర్మూలనపై పోలీసులు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు ఎస్ఐ శ్వేత డ్రగ్స్ వల్ల కలిగే అనర్ధాలు గురించి ఫ్లా కార్డులు తయారుచేసి విద్యార్థు లచే నినాదాలు చేయించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి.ఎస్ న్యాబ్ )ఈ పరీక్షల కోసం ప్రత్యేకంగా ఓ కిట్టును రూపొందించనున్నారని, డాగ్స్ వినియోగిస్తున్న వారిని ప్రధానంగా గుర్తించి గంజాయి తాగే వారిని గుర్తించడం కోసం యూరిన్ కప్పు యంత్రంతో అప్పటికప్పుడు టెస్టులు నిర్వహించనున్నారని తెలిపారు. ఎవరైనా ఈ వయసులో తెలిసి తెలియక ఉపయోగించినట్లు గాని ఈ టెస్ట్ ల వల్ల బయటపడిన వారిపై కేసులు పెట్టడం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ,ఎవరు డ్రగ్స్ కు బానిస కావద్దని ఆరోగ్యాలు పాడు చేసుకోవద్దని తల్లిదండ్రులను గు రువులను గౌరవించి వారు బోధించిన సూక్తులను, బోధనలను మరిచిపోకుండా నిత్యజీవితంలో ఉపయోగించుకొని భావితరాలకు క్రమశిక్షణ కలిగిన మంచి పౌరులుగా మంచి సమాజాన్ని నిర్మించే వారిగా యువత ఉండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు దొంగలను అరెస్టు చేసిన గీసుగొండ పోలీసులు



**వరంగల్ ఈస్ట్, జులై 18 (జనం సాక్షి)** ఈనెల 17న సాయంత్రం గొర్రెకుంట క్రాస్ రోడ్లో గీసుగొండ యస్.ఐ జాని పాష ఆధ్వర్యంలో పోలీ సులు వాహనాల తనిఖీ నిర్వ హి స్తుం డగా నలుగురు వ్యక్తులు రెండు స్కూటీల పై అను మానా స్పదంగా ప్ర యాణిస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు పల్లకొండ.ఉపేందర్,పళ్లకొండ. వంశీ,పులిచేరి .ప్రసాద్ మరియు జూలూరి.ధనుష్ అందరిది నివాసం కాశీబుగ్గ వీరు గతంలో గొర్రెకుం టలోని టీఎస్ ఎస్పీడీసీఎల్ ట్రాన్స్ఫార్మర్ రిపేర్ షెడ్ లోని కాపర్ వైర్లను,గోపాల్ రెడ్డి నగర్ ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను మరియు హరిహర ఎస్టేట్ లోని అపర్ణ అపార్ట్మెంట్ లో ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను దొంగతనం చేసినట్లు వొప్పుకొనగా అట్టి దొంగతనానికి వాడిన స్కూటీ లను సీజ్ చేసి అట్టి దొంగలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి ఈ రోజు కోర్టు ముందు హాజరుపరచడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమంలో గీసుగొండ ఇన్స్పెక్టర్ బాబులాల్,యస్.ఐ జానిపాష, ఏ ఎస్ ఐ సుదర్శన్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఎంజీఎం సెంటర్లో సైలెన్సర్స్ తుక్కు తుక్కు




**వరంగల్ ఈస్ట్, జూలై 18 (జనం సాక్షి)** శబ్ద కాలు ష్యం చేస్తున్న బైకులను ట్రా ఫిక్ పోలీసులు పట్టుకు న్నారు. వా టికి సంబం ధించిన సుమా రు 150 సై లెన్సర్లను వరంగల్ ఎం జీఎం జంక్షన్లో రోడ్డు రోలర్ సహాయంతో గురు వారం తొక్కించారు. ఈ సందర్భంగా హాజరైన ట్రాఫిక్ ఏ సి పి సత్య నారాయణ మాట్లాడుతూ ఎవరూ కూడా ఇలాంటి వాడొద్దని అన్నారు. సౌండ్లతో శబ్ద కాలు ష్యం పెంచుతున్నారని, ఇది ఒక ఫ్యాషన్గా యువతకు మారిందన్నారు. ఇలాంటివి పునరా వృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామ కృష్ణ, నాగబాబు, ఎస్సై రాజన్ బాబు, ఆర్ఎస్ఐ సాయి కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# సెల్యూట్ తెలంగాణ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన డాక్టర్ వన్నాల వెంకట రమణ




**వరంగల్ ఈస్ట్, జూలై 18 (జనం సాక్షి)** ధర్మారం లోని వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షుడు శ్రీ గంట రవి ఆధ్వర్యం లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం లో సెల్యూట్ తెలంగాణ ను తీర్మానాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ. సెల్యూట్ తెలంగాణ తీర్మానాన్ని బల పర్చిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అనంతరం డాక్టర్ వన్నాల మాట్లాడుతూ మే, 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 17 సీట్లకు గాను 8 సీట్లు గెలిపించి, కాంగ్రెస్ పార్టీ కి సరి సమానంగా నిలిపిన తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీలో వరంగల్ జిల్లా కార్యవర్గం సెల్యూట్ చేస్తుంది అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలిచి మొత్తం 119 శాసన సభ నియోజకవర్గాలలో 46 నియోజకవర్గాలలో ఆధిక్యం సాధించింది. మన వరంగల్ జిల్లా విషయానికి వొస్తే అసెంబ్లీ ఎన్నికలు, 2023 లో బీజేపీ కి పొలైన ఓట్లతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికల్లో 2024 లో జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ఓట్ల శాతం గణనీయంగా పెరిగింది. ఇంతటి స్థాయిలో బీజేపీ ఓట్ల శాతం పెరగటానికి కృషి చేసిన బీజేపీ నాయకులకు , కార్యకర్తలకు జిల్లా ప్రజలకు బీజేపీ పార్టీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ , రత్నం సతీష్ షా , జిల్లా ప్రధాన కార్యదర్శులు భాకం హరీష్ శంకర్ , పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా మొహరం పండుగ వేడుకలు



**మహా ముత్తారం జూలై 18( జనం సాక్షి)** మొహరం పండుగ అన్ని కుల మతాలకు అతీతంగామొహరం పండుగ వేడుకలు సంబంధించిన ముస్లింసోదరులు జరుపుక ంటున్నారు. గురు వారం మొహరంపండుగ సందర్భంగా పోలారం గ్రామానికి చెందినకొ ంతమంది ముస్లింసోదరులుమండలంలోనిములుగుపెల్లి,స్తంభం పెల్లి,( పిపి)వజి నేపల్లి ,గ్రామాల్లోడప్పుసప్పులతో తిరుగుతుంటే ప్రతి ఇంటింటికి నీళ్లుఆరగించిదండం పెట్టి అనుకున్న పనులన్నీ సజావుగా సాగి కుటుంబ సభ్యులం తాఆరోగ్య ంగాఉం డాలని కానుకలుచెల్లించి వారి దీవెనలు పొందారు భక్తులు. ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు,గ్రామప్రజలుభక్తులుపాల్గొన్నారు.

# మలకపల్లి గ్రామాన్ని సందర్శించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు



**వరంగల్ ఈస్ట్, జూలై 18 (జనం సాక్షి)** కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ శాస్త్రవేత్తల బృందం దత్తత గ్రామమైన మలకపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగినది. ఈ సందర్శనలో భాగంగా పశుగ్రాసాల ఎదుగుదలని, గడ్డి కోసే యంత్రాన్ని పరీక్షించిన పిమ్మట దానిని ఎలా ఉపయోగించాలో రైతులకు చూపెట్టడం జరిగినది. ఈ గడ్డి కోసే యంత్రం ను మరియు పశుగ్రాసాల రకమైన సూపర్ నాపియర్ను కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ వారు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా పాడి రైతులకు అందించడం జరిగినది. పశుగ్రాసాలను కత్తిరించి మేపడం ద్వారా పశువులకు తొందరగా జీర్ణం అవ్వడమే కాకుండా మేత వృధా అవ్వడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ యంత్రం ద్వారా కత్తిరించబడిన పశుగ్రాసాలతో పాతర గడ్డిని కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే ఈ వర్షాకాలంలో మిగతా పశుగ్రాసాలైన కో–ఫోర్ ఏపీ బీఎన్ –1, సోర్గం లను పెంచుకోవడం ద్వారా అధిక పాల దిగుబడి పొందవచ్చని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ రాజు, డాక్టర్ గణేష్ మరియు పాడి రైతులు పాల్గొనడం జరిగింది.

# గని ప్రమాద కారకులపై చర్యలు తీసుకోవాలి

## టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మణి రాం సింగ్



బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి )రామగుండం సింగరేణి ఓసీపీ 2 గని ప్రమాదంలో కారకులపై చర్యలు తీసుకోవాలి టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రాం సింగ్ డిమాండ్ చేశారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని టీఎన్టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం సింగరేణి ఓసిపి 2 గని ప్రమాదంలో ఇద్దరి కార్మికులు వాటర్ పైప్ లైన్ మరమ్మత్తులు చేస్తుండగా, సైడ్ పైకప్పు కూలి ఫిట్టర్ ఉప్పు వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ విద్యాసాగర్ బుధవారం సాయంత్రం జరిగిన గని ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. క్వారీలోని సౌత్ కోల్ ఏరియాలో సైడ్ వాల్ లోపల 8 ఇంచుల పైప్ లైన్ లీకేజీ అరికట్టడానికి పనులు చేస్తుండగా మట్టి సైడ్ ఒక్కసారిగా కూలింది. పిట్టర్ ఉప్పు వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ విద్యాసాగర్లు అక్కడికక్కడే మృతి చెందగా, సమ్మయ్య, వివిఎస్ రాజు గాయపడ్డారు. కార్మికులు పనిచేస్తున్న స్థలములో షిఫ్ట్ అండర్ మేనేజర్, మెకానికల్ చార్జెండ్ అట్టి స్థలన్నీ పరిశీలించిన తర్వాతనే వారికి అక్కడ పనిచేయుటకు అనుమతించాలి, కానీ సేఫ్టీని విస్మరించటంతో అక్కడ కార్మికుల ప్రాణాలు గాలిలో కలసిపోయినాయని ఆరోపించారు. గని ప్రమాదంపై 24 గంటల్లోపు డీజీఎంఎస్ చే విచారణ చేయించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రెండు కోట్ల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి వెంటనే ఉద్యోగం కల్పించాలని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి పైనే కాకుండా రక్షణ చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సింగరేణిలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకూడదని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, కోశాధికారి రాజనర్సు, ముదిగంటి దామోదర్ రెడ్డి, టీఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రవీందర్, టీఎన్టీయూసీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొండే శ్రీనివాస్, నాయకులు గద్దెల నారాయణ, కొంచెం భూపతి, తలారి రాజు, ఓ జీవరత్నం, బొల్లు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మిట్టపల్లి కపిల్ కుమార్

వరంగల్ ఈస్ట్, జూలై 18 (జనం సాక్షి) వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగసాయిపేట చెందిన మిట్టపల్లి అనిల్ కుమార్ గురువారం బిజెపిలో చేరారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ కొండ విశ్వేశ్వర రావు సమక్షంలో వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన బిజెపిలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా మిట్టపల్లి కపిల్ కుమార్ తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి )బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో గురువారం గ్రామీణ అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అనుభవ వైద్యుల అవసరం ఎంతైనా ఉందని, వారికి శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్స్ ఇవ్వాలనే ఆదేశాలతో పాలాభిషేకం చేసినట్లు నెన్నెల మండల అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ముదాం రమేష్ అన్నారు. 2008లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సైతం అనుభవ వైద్యులకు శిక్షణ ఇప్పించి వారి సేవలను ఉపయోగించుకున్నారని, ప్రస్తుత ముఖ్యమంత్రి కూడా అదేవిదంగా ఆదేశాలు ఇవ్వడం తమకు సంతోషకరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అనుభవ వైద్యులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అనుభవ వైద్యులు కాసం పురుషోత్తం, మొండయ్య, బొమ్మెన సునీల్, ప్రకాష్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమయం విలువ తెలుసుకోవాలి




కాసిపేట జులై 18(జనం సాక్షి)విద్యార్థులు సమయం విలువ తెలుసుకొని సమయాన్ని వృధా చేయకుండా వారి జీవితం తీర్చిదిద్దు కోవడానికి వినియోగించాలని ధర్మారావుపేట ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ నాయక్ అన్నారు. విద్యార్థి జీవితంలో పాఠశాల విద్యా సమయం అత్యంత కీలకమని, ఈ సమయాన్ని ఎవరైతే చక్కగా సద్వినియోగ పరుచుకుంటారో వారి జీవితాలు బంగారు మయమవుతాయని, భవిష్యత్తుకు బాటలు నిర్మిస్తాయని అన్నారు. విద్యార్థులకు పేదరికం అడ్డుకాదని, ఉన్నతంగా చదువుకొని పాఠశాలకు పేరు తీసుకొని రావాలని కోరారు. ధర్మారావుపేట ఉన్నత పాఠశాలలో గురువారం స్వర్గీయ బొంకూరి అనసూయ (మందమర్రి) రిటైర్డ్ టీచర్ నాలుగవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, పాఠశాలకు గోడ గడియారాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనసూయ మేడం ఎనలేని సేవ చేసిందని ఉపాధ్యాయులు అందరూ కొనియాడారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని సేవ చేయడం చాలా మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అరుణ్ ప్రదీప్, సంధ్య, కిరణ్ సందీప్, బాబ్జి మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాల గురించి అవగాహన



నేరడిగొండ జూలై18(జనంసాక్షి)విద్యార్థి దశ నుండి చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పంద్రం శంకర్,తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాధవ్ లు అన్నారు.గురువారం రోజున సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మండల న్యాయ సేవధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ,ఇచ్చోడ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల యందు విద్యార్థులకు చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పంద్రం శంకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని విద్యాహక్కు బాల్య వివాహాలు మోటార్ వెహికల్ మహిళల పోక్సో చట్టాలు లోక్ ఆదాలత్ నేరల నమోదు ఎఫ్ఐఆర్ చార్జీసీట్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షబానా తరుణం తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ న్యాయవాది కుమ్మరి విజయ్ కుమార్ ఎట్టం రాములు ఏఎస్ఐ మారుతీ ప్రధానోపాధ్యాయులు సర్వీసెస్ శ్రావంతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్,ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ రావు

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి ఎమ్మెల్సీ దండే విఠల్



కాగజ్ నగర్: 18జూలై (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పరిఢవిల్లిలి అనే ఉద్దే శంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 20 కోట్ల మొక్కలు రాష్ట్ర వ్యాప్తంగా నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది అని మొక్కలను నాటడం వల్ల వాతావరణంలో ఆక్సీజన్ స్థాయి పెంచడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించవచ్చు అని గౌరవ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ దండే విఠల్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ శాఖ మరియు ఫారెస్ట్ శాఖ వారు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మరియు స్థానిక గౌరవ సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్ రావు మరియు జిల్లా అదనపు పాలన అధికారి శ్రీ దీపక్ తివారీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు చెట్ల మొక్కలను నాటి నీరు పోశారు.అలాగే సిర్పూర్ పేపర్ మిల్లు కంపెనీ ఇంటిగ్రేటెడ్ పెపర్ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ రూపొందించిన కాలుష్య రహిత చేతి సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం మరియు పట్టణ అధికారులు నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ గెడెం నగేష్



నిర్మల్ బ్యూరో, జూలై18,జనంసాక్షి,: ఇటీవల అకాల మరణం చెందిన బోథ్ మాజీ వ్యవ సాయ మార్కెట్ చైర్మన్ మహ్మద్ రఫీ అహ్మద్ కుటుంబాన్ని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడెం నగేష్ పరామర్శించారు.గురువారం నిర్మల్ పట్టణంలోని గాజుల పెట్ నివాసంలో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మృతికి గల కారణాలను అడిగి తెలుసు కున్నా రు.గత నెలరోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని పలు ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని తెలిపారు,ఈసందర్భంగా నగేష్ మాట్లాడుతూ రఫీ తనకు బాల్యమిత్రుడని సహచర మిత్రున్ని కోల్పోవడం తనకు ఎంతో బాధ కలిగించిందని అన్నారు, తన గెలుపుకు ఎంతో కృషి చేశారని,ఆయన మరణం కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. రఫీ అహ్మద్ కుటుంబానికి తాను అండగా ఉంటానని,ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఆయన వెంట బోథ్ నియోజకవర్గ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు



దంతాలపల్లి జులై 18(జనం సాక్షి)తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ ప్రకటించింది. ఈ మేరకు పలు విడుదల లో రుణమాఫీ అందజేయనుండగా గురువారం 1 లక్ష రూపాయల రుణం కలిగిన రైతులను ప్రకటించి, మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగ్గులోతు బట్టు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తండా చిన్న రాములు, బాలాజీ, ఏరుకొండ యాకన్న,ధర్మారపు వెంకన్న, గంధసిరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## వారంలో రెండు రోజులు డ్రైడే విధిగా పాటించాలి

## డాక్టర్ రఘురాం



పలిమెల, జులై 18 (జనంసాక్షి )మండలంలోని బూర్గుడెం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని అధికారులు నిర్వహించారు. ఈ శిబిరాన్ని అధిక రక్తపోటు, అసంక్రమిత వ్యాధులు, షుగర్ వ్యాధులను గుర్తించడానికి అధిక రక్తపోటు డయాబెటిస్ జబ్బులు స్క్రీనింగ్ చేయడం కోసం ఏర్పాటు చేశారు. వాతావరణ వ్యాధులు సమీపిస్తున్న సమయంలో అవగాహన కల్పించడంలో భాగంగా దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా డెంగ్యూ జ్వరాల నిర్మూలన కోసం పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ఇంటి పరిసరాల్లోని పాడుబడ్డ వస్తువులు, కూలర్లు, డబ్బాలలో నీరు నిల్వ లేకుండా చేయాలని తద్వారా దోమల సంతతిని వృద్ధి చేయకుండా అరికట్టాలని, వారంలో కనీసం రెండు రోజులు డ్రై డే విధిగా పాటించాలని డాక్టర్ రఘురాం తెలిపారు. అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో పలిమెల మండలం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖకు నిర్దేశించిన అస్పిరేషన్ బ్లాక్ లక్ష్యాలను సంపూర్ణత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా 12 వారాల రూపు గర్భిణీ స్త్రీల నమోదు 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ మరియు డయాబెటిస్ రోగాల స్క్రీనింగ్ లక్ష్యాలను ఈ మూడు నెలల కాలంలో పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలిమెల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ రఘురాం, మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ప్రకాష్ రెడ్డి, అస్పిరేషనల్ బ్లాకు పలిమెల ఇంచార్జ్ ప్రశాంత్, ఏఎన్ఎం లావణ్య, ఆశా శ్రీలత, పంచాయతీ కార్యదర్శి మదన్ తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### వరంగల్ డిసిసిబి, టెస్కాబ్ చైర్మన్ రవీందర్రావు

### రైతు రుణమాఫీ హర్షిస్తూ డిసిసిబి భవన్ వద్ద సంబరాలు



వరంగల్ బ్యూరో, జులై 18 (జనం సాక్షి) రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని వరంగల్ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ రాష్ట్ర చైర్మన్ మార్నేని రవీందర్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించినందుకు హర్షిస్తూ గురువారం వరంగల్ డిసిసిబి భవన్ వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్నేని రవీందర్రావు మాట్లాడుతూ జిల్లాలో సుమారు 23 వేల మందికి 106 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతుల కళ్ళల్లో ఆనందాలు కనిపిస్తున్నాయన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వం చేయని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందన్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వివరించారు. రైతు సంక్షేమము రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రవీందర్రావు పేర్కొన్నారు. అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మురళి, హరిప్రసాద్, రమేష్, గోపాల్ రావు, శ్రీనివాస్, రవిరాజ్, రవీందర్ తో పాటు సొసైటీ చైర్మన్లు ఆకుల రమేష్, దామోదర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



జనగామ ప్రతినిధి, జులై 18(జనంసాక్షి ): జిల్లా కేంద్రం బస్టాండ్ చౌరస్త లో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రైతు రుణమాఫీ అమలు చేసినందుకు గాను రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ హామీలు అమలు చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే, రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రారంభించి అమలు చేస్తున్న దమ్మున్న ముఖ్యమంత్రి కూడా రేవంత్ రెడ్డి అని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఎన్నికల సందర్భంగా వరంగల్లో రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ గారు ప్రకటించగా ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ?కేసీఆర్ 7 లక్షల కోట్లు అప్పు చేసి, అప్పుల రాష్ట్రంగా మార్చి కాంగ్రెస్ పార్టీ కి అప్పజెప్పినా కూడా మాట ప్రకారం రుణమాఫీ చేయడానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని, మొదటి విడతగా గురువారం రోజు లక్ష రూపాయల వరకు రైతుల ఖాతాల్లో జామచేస్తారని, రెండో విడతగా ఈ నెల 31వరకు 1 లక్ష 50వేల వరకు, మూడో విడతగా ఆగస్టు 15 వరకు రెండు లక్షల వరకు నేరుగా రైతుల కాతాల్లో జమ చేస్తారన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడంతో పాటు 6 గ్యారెంటీలు కూడా అమలు చేయడం జరుగుతుంది. కేవలం జనగామ జిల్లాలోనే 26వేల మంది రైతులకు లక్ష రూపాయలు ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. రుణమాఫీ కి 32వేల కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ?రుణమాఫీ పై హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని స్పీకర్ ఫార్మేట్లో లేఖ ఇవ్వాలన్నారు. ?కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చినా కాంగ్రెస్ బయపడకుండా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసి మాట నిలుపుకోవడం జరుగుతుందని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అందరు కలిసి రాష్ట్రం లోని రైతులను రుణమాఫీ చేస్తాం అని చెప్పి చేయకుండా మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి పార్టీ, ప్రజల పార్టీ అని,° శుభాకాంక్షలు తెలుపుతు అలాగే ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాహుల్ గాంధీ కి జిల్లా రైతాంగం తరపున, నా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):భూపాలపల్లి వంద పడకల హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ స్వరూప అనే పేషెంట్ సోదరుడు పిప్పాల రాజేందర్ గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ లకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మండలం కొంపెల్లికి చెందిన తన సోదరి సాగి స్వరూప ట్రీట్మెంట్ విషయంలో హాస్పిటల్ లోని డాక్టర్లు నిర్లక్ష్యం వహించడం కారణంగా ప్రాణపాయ స్థితికి చేరిందని ఆరోపించారు. గాయాలబారిన పడిన తన సోదరి స్వరూప ను భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్లో, స్థానిక డాక్టర్లను నమ్మి ఈ నెల 10న అడ్మిట్ చేయడం జరిగిందన్నారు. హాస్పిటల్లో జాయిన్ అయినప్పటి నుండి శ్వాస ఆడడం లేదని విపరీతంగా తలనొప్పి లేస్తుందని బెడ్ పై పడుకోలేక పోతున్నానని డాక్టర్లకు విన్నవించుకున్నప్పటికి కూడా డాక్టర్లు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ విషయంపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ కు పలుమార్లు ఫోన్ చేసినప్పటికి కూడా మీ సోదరికి నార్మల్ గానే ఉంది. జస్ట్ చాతి నొప్పే ఇబ్బంది ఏమి లేదని చెప్పడం జరిగిందన్నారు. డిశ్చార్జి చేయవచ్చు అని కూడా చెప్పి, కొంచెం రెస్ట్ తీసుకుంటే సరిపోతుందని ఈ నెల 14న డిశ్చార్జి చేయడం జరిగిందని, మేము మా సోదరిని ఇంటికి తీసుకెళ్లిన తరువాత తీవ్ర ఇబ్బంది పడుతుంటే హన్మకొండలోని గుడ్ లైఫ్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి డాక్టర్లకు చూపించగా వారు పరీక్షలు నిర్వహించి, నాలుగు పక్క బొక్కలు విరిగి బ్లెడ్ బ్లీడింగ్ అయి ఇన్ఫెక్షన్ అయిందని పేషెంటు కండిషన్ ఇంత సీరియస్ గా ఉందని చెప్పడం జరిగిందన్నారు. భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న మా సోదరికి ఎలాంటి వైద్యం అందించకుండా, వైద్యం చేస్తున్నట్లు కాలయాపన చేసి ఇంత సీరియస్ కండిషన్ కు కారకులైన హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్ వెంటనే కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపించాలని, హాస్పిటల్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పిప్పాల రాజేందర్ తెలిపారు.

# సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):భూపాలపల్లి మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన రేగళ్ల ప్రమోద్ సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో బీకాం - సీఏ ఫైనల్ ఇయర్ చదువుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా గురువారం భూపాలపల్లి సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని తల్లిదండ్రులైన రవి - లత లను, కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ నిర్వాహకులు గుర్రపు రవీందర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, రేగళ్ల ప్రమోద్ కుటుంబానికి ఎల్ల వేళలా అండగా ఉంటూ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపల్ ఎలూగూరి హరికృష్ణ, లెక్చరర్స్ మొగిలి, రాజేష్ కుమార్, రాజు, నరేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేయడానికి పదవీ విరమణ ఉండదు

**డబ్బులుతో పదవులు పనులు రావు**

**స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్పూర్ , జులై 18 , (జనం సాక్షి) :** పదవికి విరమణ ఉంటు ంది తప్ప, ప్రజాసేవకు విరమ ణ ఉండదని మాజీ ఉపముఖ్యమం త్రి,స్టేషన్ ఘనపూ ర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలకేంద్రంలోని వరలక్ష్మి ఫంక్షన్ హల్ లోనిర్వహిం చిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవి విరమణ, వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథి గా హాజరై యంపీపీ ,ఎంపీటీసీలను శాలువాతో ఘనం గా సన్మానించారు. అనంతరం ఎంఎల్ఏ కడియం శ్రీహరి ని, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా ను పూల మాలలతో ,మెమోంటోతో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, ఎంపీటీసీ లు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి మాట్లాడుతూ పదవికాలం ముగిసిన ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల్లోనే ఉండాలని సూచించా రు.తద్వారాపదవులు మళ్ళీవరించే అవకాశంఉంటుం దని తెలిపారు. డబ్బులతో పదవులు పనులు రావని,కష్టపడ్డవారికే అవకాశాలు వస్తాయన్న విషయం గుర్తు పెట్టుకోవలన్నారు.ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుం డా విధులు నిర్వర్తించాలని సూచించారు. నియోజకవ ర్గంలో ఎట్టిపరిస్థితుల్లోనూ అవినీతినిసహించేది లేదని అన్నారు.జులై 18 రాష్ట్రచరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకా రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు ఈరోజు మొదటివిడతగా లక్ష రూపాయ లు పంట రుణాలను తీసుకున్న రైతుల ఖాతాలో నిధు లు వేయబోతున్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంచేస్తుందన్నా రు. గురుజరాత్ మోడల్ అనేది బీజేపీ నాయకుల మాటలకే పరిమితమైందని, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డినాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు. రాష్ట్రం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అంది స్తున్నారని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి గారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు, ఎంపీటీసీ లు, చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవాలయం మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, వంగాల జగన్ మోహన్ రెడ్డి, దిలీప్ రెడ్డి,బొమ్మిశెట్టి బాలరాజు, మామిడాల లింగారెడ్డి, యాదవరెడ్డి, లక్ష్మారెడ్డి,రంగు రమేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ తో రైతుల సంబరాలు

**మండల కేంద్రము నుండి చాగల్ వరకు ర్యాలీ**

**సీఎం రేవంత్ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అధికారులు, రైతులు**

**పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్పూర్, జులై 18 , ( జనం సాక్షి ) :** ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు ఈరోజు మొదటివిడతగా లక్ష రూపాయలు పంటరుణాలను తీసుకున్న రైతుల ఖాతాలో నిధులువేసినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో నాయకులు,కార్యకర్తలు,రైతులు మండలకేంద్రములో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనం తరం మండల కేంద్రము నుండి చాగల్ రైతు వేదిక వరకు బారీ ర్యాలీ నిర్వహిం చారు.ఏకకాలంలో రైతుల కు రుణమాఫీచేసిన ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఏర్పా టు చేసిన టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలో అధికా రులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని విన్నారు. కార్యక్ర మం అనంత రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు ఈరోజు మొదటివిడతగా లక్ష రూపాయ లు పంటరుణాలను విడుదల చేసినందుకు గాను సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,స ఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాబి షేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగా ణ ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్య క్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఏవో చంద్రన్ కుమా ర్, ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి అశ్విన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, నాయకులు బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేంద ర్ రెడ్డి, పోగుల సారంగపాణి,బూర్ల శంకర్, సింగపురం వెంకటయ్య,వెంకటేశ్వర్ రెడ్డి, తోట వెంకన్న, , యాకయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిలో చేరిన మిట్టపల్లి కపిల్ కుమార్




**వరంగల్ ఈస్ట్, జూలై 18 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగ సాయిపేట చెందిన మిట్టపల్లి కపిల్ కుమార్ గురువారం బిజెపిలో చేరారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఎంపీ కొండ విశ్వేశ్వర రావు సమక్షంలో వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ అధ్యక్షతన బిజెపిలో చేరడం జరిగిందని ఈ సందర్భంగా మిట్టపల్లి కపిల్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ తూర్పు నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కొండేటి శ్రీధర్, హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై వీడియో కాన్ఫరెన్స్

**కొత్తగూడ జూలై 18 జనం సాక్షి :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలం వ్యాప్తంగా 174 మంది రైతులకు రుణమాఫీ రావడం జరిగింది. లక్ష రూపాయలకు మొదటి విడతగా వారి బ్యాంకు ఖాతాలో జమ రైతు రుణమాఫీ – 2024, నిధుల విడుదల కార్యక్రమం, గురువారం కొత్తగూడ మండలంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాదేవి,వ్యవసాయ అధికారి ఉదయ్,ఏఈఓ లు రాజు యశ్వంత్ సుస్మిత అరవింద్ వినోద్ రైతులు వజ్జ సారయ్య రూప్ సింగ్, పుష్పలత, సమ్మయ్య ఈర్య వివిధ గ్రామాల రైతులు పాల్గొని సంబరాలు జరపడం జరిగింది.

# రైతు రుణమాఫీ సంబరాలు విజయవంతం

**నెరడిగొండ జులై18(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించి రైతుల ఖాతాలో గురువారం రోజున 1లక్ష రూపాయల వరకు జమ చేయడంతో రైతులను రుణ విమక్తులను చేసిన సందర్భంగా మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా లక్ష రూపాయల విడుదల చేస్తున్న సందర్భంలో నియోజకవర్గంలోని అన్ని రైతు వేదికల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,రైతులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీలతో సంబరాలను నిర్వహించుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై రైతులు ఆనందోత్సాహాలతో సంబరాలను విజయవంతం చేశారు.

# సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ సమక్షంలో పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల పంట రుణాలను మాఫీ చేస్తుందని అన్నారు. నేడు మొదటి విడత లక్ష లోపు పంట రుణలు ఉన్న 1669 మంది రైతుల పంట రుణాలు మాఫీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలి చదవాలి

## అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు




**భైంసా జూలై 18 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణం లోని సాంఘిక సంక్షేమ బాలిక హాస్టల్ విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా పదవ తరగతి,ఇంటర్ చదువుతున్న నాలుగు వందల విద్యార్థులు ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వాడేకర్ లక్ష్మన్ మాట్లాడుతూ అందరూ ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని చదివితే విజయం మి సొంతం అవ్తుంది అనుకున్న లక్ష్యాన్ని చేరుతారు చదివేటపుడు బయన్ని వీడి కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి ఒత్తిడి లేకుండ చదివితే విజయం మన సొంతం అవ్తుంది అని సమయాన్ని వృథా చేయకుండా చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు అలాగే ఉన్నత చదువులు చదివి తల్లి తండ్రుల పేర్లు తర్వాత తోట లక్ష్మన్ ధూమ్ ధం సింగర్ మంచి పాటలను పడుతూ విద్యార్థినులకు స్టడీ స్కీల్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ సుమలత ,ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు పాల్గొన్నారు.

# మాట తప్పని ముఖ్యమంత్రికి పాలబిషేకం




**బచ్చన్నపేట జూలై 18 ( జనం సాక్షి)** రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేస్తా అని చెప్పి నేడు లక్ష వరకు రుణమాఫీ చేసిన మాట తప్పని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బచ్చన్నపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం రేవంత్ రెడ్డి చిటపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్. కోడూరి మహాత్మ చారి. మట్టి బాలరాజ్. బందారం క్రాంతి కుమార్. గంగ బుచ్చిరెడ్డి. ఎండి యూసుఫ్. పెచ్చిటి మోహన్ రెడ్డి. ఎండి మసూద్. దిడ్డిగా రమేష్. బుర్ర బాలమణి. నీలా రమేష్. చింతల కర్ణాకర్. బొమ్మెర్ల వేణు వందనం. ఆమ్ రాజ్ భాగ్యలక్ష్మి. దండగల లక్ష్మయ్య అధిక కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## రైతు ముఖంలో సంతోషం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్తన్న



**రేగొండ,జులై18(జనం సాక్షి):**మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతు మొఖంలో సంతోషం చూడటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన అన్నారు.నేడు లక్ష రూపాయల వరకు మొదటి దఫా రుణమాఫీ చేయడం జరిగింది కాగా ఈ కార్యక్రమంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. లబ్ధిదారులతో నేరుగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖీ మాట్లాడి రైతుల సంతోషంలో పాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ విజ్జన్ రావు,సీపీఓ శామ్యూల్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్,ఎంపీడీఓ వేంకటేశ్వర రావు,ఏఓ వాసుదేవ రెడ్డి,మండలంలోని ఏఈఓ లు,రైతులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యమే.. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**మంగపేట జూలై 18(జనంసాక్షి)**మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చౌలం వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతన్నలకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీలో భాగంగా గురువారం 1లక్ష రూపాయలు రుణమాఫీ కావడంతో హర్షం వ్యక్తపరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వారు కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ వంటివి కాంగ్రెస్ పార్టీకి అలవాటు లేదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమ్మ మాటఅంగన్వాడి బాట

**భీమదేవరపల్లిబీజులై18(జనం సాక్షి)** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లారం గ్రామంలో గురువారం సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ ఆధ్వర్యంలో రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లల ఇంటింటికి తిరిగి ప్రీస్కూల్ లబ్ధిదారుల తల్లులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ స్వరూప,మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లలకు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ఆటపాటలతో విద్యను నేర్పించడం జరుగుతుంది అని తెలిపారు.నూతన జాతీయ విద్యా విధానంలో వచ్చిన ఇవ్వడం జరిగింది అన్నారు. శిక్షణ పొందిన టీచర్లు అంగన్వాడీలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది కాబట్టి పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప , సూపర్వైజర్ అనితాదేవి,అంగన్వాడి టీచర్లు శోభ,తిరుమల, పద్మ, ఆశా కార్యకర్తలు, గ్రామక్య సంఘ సభ్యులు,తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిర్మాజీపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



**వరంగల్ ఎంజీఎం జూలై 18 (జనంసాక్షి):**గురువారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల గిర్మాజీపేట్ కొత్తవాడ ఆటోనగర్ నందు జరిగిన స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమంలో హెచ్ఎం నాగమణి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మట్టేవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి పాఠశాలలోని 8 మరియు 9వ తరగతి చదువుతున్న 115 మంది విద్యార్థిని విద్యార్థులకు తన చేతుల మీదుగా ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ ని పంపిణీ చేశారు. అదేవిధంగా పదవ తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ కొరకు 4 వేల రూపాయలు నగదును అందజేశారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా వెలుగొందాలంటే విద్య ఒక సాధన దాని కొరకు విద్యార్థులందరూ ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు అదేవిధంగా భవిష్యత్తులో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరాల దృష్ట్యా నా శక్తి మేరకు సహాయ సహకారాలను అందించగలనని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది మరియు సీనియర్ ఉపాధ్యాయులు భూపాల్ , బుచ్చి రెడ్డి, దుర్గం రవి , అప్సర్ సరోజినీ దేవి మరియు శకుంతల దేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రైతుల ముఖంలో చిరునవ్వు కోసమే రుణమాఫీ

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**బెల్లంపల్లి, జులై 18, (జనంసాక్షి )**రైతుల ముఖంలో చిరునవ్వు కోసమే కాంగ్రెస్ పార్టీ పంట రుణమాఫీ చేసిందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. గురువారం బెల్లంపల్లి మండలం కన్నాల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొని వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణ మాఫీ తో రైతు మొఖంలో చిరునవ్వు చిగురించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణ మాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం తో రైతులకు చాలా లాభం జరిగిందన్నారు. రైతు సంక్షేమం అభివృద్ధి కీ పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కు ఇతర మంత్రులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**పెంబి,జూలై18,జనంసాక్షి** :రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షలా రుణమాఫీని చేసినందుకు గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి, రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నల్ రెడ్డి,తులాల శంకర్, గొల్ల రాజన్న,భీమన్న, స్వామి, దేవేందర్,భూమేష్, రమేష్, కృష్ణమాచారి నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో రైతు రుణమాఫీ సంబరాలు



**పెద్దవంగర జులై 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు రుణమాఫీ సంబరాలను నిర్వహించడం జరిగింది.రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్సు(దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సచివాలయం నుంచి రుణమాఫీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడి వారు తీసుకున్నటువంటి రుణాల వివరాలు, వారికి ఉన్నటువంటి వ్యవసాయ సాగు భూమి వివరాలు, కుటుంబ స్తితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో లక్ష రూపాయలు వరకు ఉన్నటువంటి వ్యవసాయ రుణాలను మాఫీ జమచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మురళి, వెంకన్న, యాకన్నా, సైదులు,వ్యవసాయ అధికారులు, ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నెరడిగొండ జులై18(జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర రైతులకు రైతు బంధువు అని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం వరంగల్ డిక్లరేషన్ సందర్భంగా ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ ఆనాడు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏకకాలంలో రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా లక్ష రూపాయలు విడుదల చేస్తున్న సందర్భంలో గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి ముందుగా పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులతో కలిసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు ,బ్లాక్ అద్యక్షులు ప్రఫుల్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, నాయుడు రవి బద్దం పోతారెడ్డి,కపిల్, తొడసం శంకర్, ముల్రిగౌడ్ మందుల రమేష్ రాజు మాజీ సర్పంచ్ మధుకర్ రాథోడ్ సుభాష్ ఆడేజనార్ధన్ శంకర్ పాల శంకర్ బొలిశెట్టి రాములు యాదవరావు ఆడే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

